ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

## బులెటిన్ నెం. XXXV/87/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 30.10.2024 (బుధవారం) నుండి 03.11.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18 నుండి 25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు 24 గంటలలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును మరియు తరువాత నాలుగు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- వేరుశనగ (దక్షిణ తెలంగాణా), కుసుమ, శనగ, ఆవాలు మరియు మొక్కజొన్న పంటలను నవంబర్ 15వ తేదీవరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- రైతులు ఆఖరి దుక్కిలో మొత్తం బాస్వరం మరియు సిఫారసు చేసిన నత్రజని మరియు పొటాసియం ఎరువులను విత్తే సమయంలో వేసుకోవాలి.
- కోసిన విత్తనాన్ని ఆరబెట్టి 10-12శాతం తేమతో గోనే సంచులలో గాని పాలిథిన్ బ్యాగులలో నింపి నేరుగా నేలపై కాకుండా చెక్క పలకలపై గాలిసోకే ప్రదేశాలలో నిలువ ఉంచాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కంకినల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో మెడవిరుపు తెగులు గమనించడమైనది. నివారణకు 2.5 గ్రా. ట్రైసైక్లోజోల్ + మాంకోజేబ్ లేదా 1.6 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి లేదా 2 మి.లీ. పికాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 1 మి.లీ. ఆజాక్సీస్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో గింజమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1మి.లీ. ప్రోపికొనజోల్ + 1మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- **ప్రత్తిలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 0.6గ్రా. టెబుకొనజోల్ + ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తెల్ల దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1మి.లీ స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - పొలం గట్లమీద ఉన్న వయ్యారి భామ కాలిపు నివారించాలి
    - ఎకరాకు 8-10 లింగాకర్షక బుట్టలను అమర్చుట ద్వారా సామూహికంగా రెక్కల పురుగులు బందించడం లేదా ఎకరాకు 4 లిగాకర్షక బుట్టలను అమర్చి వరుసగా 2-3రోజులలో బుట్టకు 7-8 రెక్కల పురుగులు గమనించినట్లయితే నివారణ చర్యలు చేపట్టాలి.
    - నివారణకు 2మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
    - ఈ పురుగు నివారణకు మందుల పిచికారి ఉదయం 10 గంటల లోపు గాని లేదా సాయంత్రం 4గంటల తరువాత చేసుకోవాలి.
- ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
    - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
    - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి
    - ఉద్ధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.5గ్రా. ఇమమేక్ టిన్ బెంజోఎట్ లేదా 0.3మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
    - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
    - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
    - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

    - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు, 2మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
    - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
    - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
    - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
    - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- **మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో కోయినోఫొర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - ఎకరానికి 8-10 (నీలం, పసుపు మరియు ఎరుపు రంగు) జిగురు అట్టలను అమర్చాలి.
    - 2మి.లీ. థయాక్లోప్రిడ్ లేదా 2మి.లీ. క్లోర్ ఫెనపిర్ లేదా 2.5మి.లీ. టోల్ ఫెన్ పైరాడ్ లేదా 1.2గ్రా. డైఫెన్ థయూరాన్ మందును 5మి.లీ. 1500పిపియం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**టమాట**

- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- **టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు**
  - ఉదృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.
  - అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
  - ఈ పురుగుల ఉదృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పసుపు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2.5గ్రా. మేఫనొక్షమ్ మరియు మ్యాంకోజేబ్ లేదా 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- సెప్టెంబర్ మరియు అక్టోబర్ మాసాలలో పసుపులో దుంప తొలుచు ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో ఆకు మచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.0గ్రా. తయోఫెనేట్ మిథైల్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2మి.లీ. హెక్షాకొనజోల్ మందును 1మి.లీ. శాన్ డోవిట్ లేదా ధనువిట్ తో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బత్తాయి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో మంగునల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 1మి.లీ. ప్రాపర్ జైట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో గజ్జి తెగులు ఆశించుటకు భాగా అనుకూలం. నివారణకు
  - తెగులు సోకినా కొమ్మలను, ఆకులను కత్తిరించి కాల్చివేయాలి.
  - 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి